# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

**ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్**

## వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 03-02-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-02-03 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-02-04 | 2023-02-05 | 2023-02-06 | 2023-02-07 | 2023-02-08 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.1 | 29.5 | 29.8 | 30.0 | 29.9 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 19.8 | 19.2 | 18.7 | 18.3 | 17.7 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 81 | 78 | 76 | 83 | 82 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 64 | 61 | 58 | 55 | 52 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 6.0 | 6.0 | 6.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 70 | 70 | 70 | 70 | 70 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 2 | 3 | 2 | 3 | 2 |

### వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 29-30 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 18-20 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

### సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వేరుశనగలో రసం పీల్చు పురుగుల నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

### ఎస్.ఎం.ఎస్. సలహా:

వరిలో ఆకు ముడుత మరియు కాండం తొలుచు పురుగు నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లేక క్లోరంట్రినిలిప్రోల్ 0.3 మీ.లీ./ లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

### పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం పొడి వాతావరణం నెలకొని వుండి రబీ వేరుశనగలో తామర పురుగులు మరియు పెను బంక ఆశించే అవకాశం వుంది. నివారణగా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. / లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడుత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేక) క్లోరంట్రినిలిప్రోల్ 0.3 మి.లీ. (లేక) ఫ్లుబెండమైడ్ 0.2 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
| --- | --- |
| కంది | • ప్రస్తుత వాతావరణం ఆలస్యంగా విత్తిన కందిలో మరుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) నోవల్యురాన్ 1 మి.లీ. (లేక) ఇండాక్సికార్బ్ 1 మి.లీ. తో పాటు వేపనూనె 5 మి.లీ./లీ. నీటికి చొ.న మొగ్గ లేక పూత దశలో పిచికారి చేసుకోవాలి. • ముందుగా విత్తిన కందిలో కాయ ఈగ నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. (లేక) థయాక్లోప్రిడ్ 0.7 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
| --- | --- |
| మిరప | • ప్రస్తుతం మిరప పంటలో పైముడుత మరియు లోముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జొలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | • ప్రస్తుత వాతావరణం మామిడిలో రసం పీల్చు పురుగులు ఆశించేందుకు అనువుగా వుంది. నివారణగా అసిఫేట్ 1.5 గ్రా. / లీ. నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. ప్రస్తుతం ఆలస్యంగా మామిడిలో పూత మొదలవుతున్న చోట మల్టి-కె 10 గ్రా. లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |